క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయీబ్రాహ్మణ ఉద్యోగసంఘం నాయకులు

పామూరు: కండరాల వ్యాధితో బాధపడుతూ ఇద్దరు పిల్లలు మంచానికే పరిమితమైన పేద కుటుంబానికి నియోజకవర్గ నాయీబ్రాహ్మణ ఉద్యోగసంఘం నాయకులు ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. పామూరుకు చెందిన పసుపులేటి విజయకు ఇద్దరు సంతానం కాగా చిన్నతనంలోనే కండరాల్లో ఏర్పడిన సమస్యకారణంగా ఇద్దరు పిల్లలు కాళ్లు, చేతుల చచ్చుపడి మంచానికే పరిమితం కాగా ఆమె భర్త కూడా అనారోగ్యంతో చనిపోవడంతో తీవ్ర ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటోంది. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయీబ్రాహ్మణ ఉద్యోగసంఘం అధ్యక్షుడు పి.పూర్ణచంద్రరావు, ప్రధానకార్యదర్శి కె.తేజ, జిల్లా కార్యదర్శి కె.సత్యం అధ్వర్యంలో బాధిత విజయకు రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్ సాగర్, సతీష్, వాసు, రిటైర్డ్ డీఎఫ్ఓ జి.సత్యనారాయణ, వి.హనుమంతరావు, గోపి, పసుపులేటి రఘురాం పాల్గొన్నారు.

కనులపండువగా గ్రామోత్సవం



కరేడులో ధ్వజ స్తంభ గ్రామోత్సవం

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడులో నూతనంగా నిర్మించిన కృష్ణుడి గుడి ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ముందుగా ధ్వజస్తంభ సహిత కృష్ణ పరమాత్మ శిలా విగ్రహం గ్రామోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. అనంతరం అనుజ్ఞ పుణ్యాహం, అంకురార్పణం, ధాన్యాధి వాసం కార్యక్రమాలు జరిపారు. వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పాల్గొన్నారు.

రేపు మండల సమావేశం

పీసీపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమణారెడ్డి తెలిపారు. ఎంపీపీ ఆత్మాల జమున్న అధ్యక్షతన జరిగే సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన కోరారు.

వల్లూరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో వల్లూరమ్మ తల్లి

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగేశ్వరరావు, ఉమాశంకర్ అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజ, గోత్రనామార్చన చేశారు. వాహన పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసులు, ఆలయ ఈఓ రమేష్ ఏర్పాట్లు చేశారు.

38 మందికి వైద్య పరీక్షలు



టంగుటూరులో రోగులను పరీక్షిస్తున్న మాదాసి వెంకయ్య

టంగుటూరు: స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదదివారం స్థానిక ఆర్య వైశ్య బజారులో నిర్వహించిన ఉచిత ప్రజా వైద్య కేంద్రంలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య వైద్య పరీక్షలు చేశారు. 38 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా ప్రైవేట్ ఆసుపత్రిలో చేయిస్తామన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సలహాదారు, ఆదాయపన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు శ్రీనివాసరావు, నత్తల హరిబాబు, రామకృష్ణ, నత్తల క్రాంతి, రాంబాబు, తేజ, సంస్థ ప్రతినిధులు దుగ్గిరాల సునీల్, నత్తల హరిబాబు, బుర్రి చంద్ర, మద్దెల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై ముమ్మర ప్రచారం

- అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచారం
- పట్టణంలో ఇంటింటా ప్రచార హోరు



కనిగిరిలో ప్రచారం చేస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్, గృహ సారథులు

కనిగిరి రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో నియోజకవర్గంలో ఆయా పార్టీ అభ్యర్థుల అనుచరులు, పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు జోరుగా ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిలను గెలిపించాలని బ్యాలెట్ నమూనాలతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈమేరకు ఇప్పటికే సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

మండలం పేరు	పట్టభద్రుల ఓట్లు	ఉపాధ్యాయుల ఓట్లు
కనిగిరి మున్సిపాలిటీ	3,525	474 (పట్టణం, మండలం
కనిగిరి మండలం	1,131	కలిపి)
హెచ్ఎంపాడు	634	21
వెలిగండ్ల	920	40
సీఎస్‌పురం	980	46
పీసీపల్లి	805	32
పామూరు	2,406	135
మొత్తం ఓటర్లు	10,401	748

పట్టణంలో జోరుగా ప్రచారం

పట్టణంలోని వార్డుల్లో ప్రచారం జోరుగా సాగుతుంది. చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్యరావు, 20 వార్డులకు చెందిన కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు కలిసి ఇంటింటా ప్రచారం సాగిస్తున్నారు. వార్డుల్లో ఇళ్లకు తిరిగి ఓటర్లను అభ్యర్థిస్తూ ఓట్ల స్లిప్పులను అందచేస్తున్నారు. వైఎస్సార్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు.

నియోజకవర్గంలో 10,401 పట్టభద్రులు, 748 టీచర్ల ఓట్లు

కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 10,401 పట్టభద్రుల ఓట్లు, 748 ఉపాధ్యాయుల ఓట్లు ఉన్నాయి.

పార్టీ బలోపేతానికి గృహసారథులు కృషిచేయాలి



మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: వైఎస్సార్ సీపీ బలోపేతానికి గృహసారథులు కృషి చేయాలని ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సూచించారు. టంగుటూరులోని అంబేడ్కర్ నగర్ గృహసారథి జక్కుల మౌనిక నివాసంలో ఆదివారం కాఫీ విత్ గృహసారథి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో వచ్చి అశోక్‌బాబును కలిశారు. యువకుల చదువులు, వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకున్న అశోక్‌బాబు.. జగనన్న ప్రభుత్వంలో విద్యార్థులకు ఎన్నడూ లేని విధంగా ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇటీవల రైలు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న చక్కా రాజేశ్వరరావును వరికూటి పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బీనీడి ఉదయకుమార్, రాష్ట్ర ఎంటీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, కొండపి ఏఎంసీ డైరెక్టర్లు టంగుటూరి రామకృష్ణ, ఎంపీటీసీ ప్రభుదాసు, బొడ్డు రవీంద్ర, 2వ సచివాలయ కన్వీనర్ కసుకుర్తి శ్రీనివాసరావు, తన్నీరు చిన వీరనారాయణ, కొమ్ము బుజ్జి, చక్కా రాజేశ్వరరావు, దుగ్గిరాల పేరాజు, వలంటీర్లు పాల్గొన్నారు.

అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి



కందుకూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



గుడ్లూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న నేతలు



వలేటివారిపాలెంలో ఎన్నికల ప్రచారం ..



రామాయపట్నంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



తిమ్మారెడ్డిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

కందుకూరు అర్బన్: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. ఆదివారం కందుకూరు పట్టణంలోని 4,10, 22, 23, 27 వార్డుల్లో ఓటర్లను కలిసి వైఎస్సార్ సీపీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు జాజుల కోటేశ్వరరావు, కందుకూరు పట్టణ జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే రఫీ, జనార్దన స్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దారం మాల్యాద్రి, పొడపాటి నాగేశ్వరరావు, గణేషం గంగిరెడ్డి, నగళ్ల నారాయ్య, శ్రీనివాస దీక్షితులు, పసుపులేటి రామకృష్ణ, మురళి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: మండలంలోని పోకూరు, శాఖవరం పంచాయతీల్లో ఆదివారం సర్పంచ్‌ల ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పి.శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఇంటూరి హరిబాబు మాట్లాడుతూ భారీ మెజారిటీతో గెలిపించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. వట్రె జగదీష్, శాఖవరం సర్పంచ్ గర్దం మాధవ, నాగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, అనుమోలు వెంకటస్వామి, యాళ్ల శివకుమార్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

గుడ్లూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు వైఎస్సార్ సీపీ తరుపున అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం చేశారు. ఎంపీపీ పులి రమేష్, జెడ్పీటీసీ కోర్నిపాటి బాపిరెడ్డి, మండల కన్వీనర్ కాపులూరి క్రిష్ణయాదవ్, జేసీఎస్ కన్వీనర్ గాజుల కిషోర్, అధికార ప్రతినిధి బిల్లా రమణయ్య, రామాయపట్నం పోర్టు అభివృద్ధి కమిటీ చైర్మన్ నక్కల శ్రీనివాసులు గృహాలకు వెళ్లి బ్యాలెట్ పేపర్ల నమూనాలు అందజేసి ప్రచారం చేశారు. నాయకులు సూర్యనారాయణ, ఏసుదాసు, చిట్టేల రవీంద్ర, ఈర్ల వెంకటేశ్వర్లు, గొర్ల రమేష్, చావల రమణయ్య, నక్కల రామక్రిష్ణ, చిట్టేల సుధాకర్, మల్లికార్జునరెడ్డి, రషీద్ పాల్గొన్నారు.

లింగసముద్రం: తూర్పు రాయలసీమ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతా ఓటుతో ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. మండలంలోని వీఆర్‌కోట, తిమ్మారెడ్డిపాలెం, యర్రారెడ్డిపాలెం, వెంగళాపురం గ్రామాల్లో ఓట్లు అభ్యర్థించారు. ఎంపీపీ పెన్నా క్రిష్ణయ్య, పార్టీ మండల కన్వీనర్ పి.తిరుపతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వి.క్రిష్ణారెడ్డి, ఎంపీటీసీ దగ్గు వెంకటేశ్వర్లు, సర్పంచ్ డబ్బుగొట్టు మల్లికార్జున, మాజీ సర్పంచ్ నోటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్ సీపీ బలపరిచిన పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని మండల పరిధిలోని రామాయపట్నం, చాకిచర్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు రామాలింగారెడ్డి, సర్పంచ్ గోవిందు, మండల జేసీఎస్ కో ఆర్డినేటర్ ధనకోటి, సచివాలయ కన్వీనర్లు జమ్ము మాధవ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కందుకూరు రూరల్: తూర్పు రాయలసీమ పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని మండలంలోని కోవూరు పంచాయతీలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం చేశారు. సర్పంచ్ ఆవుల మాధవరావు, మీడియా అధికార ప్రతినిధి వెంకటరావు, నాయకులు రామక్రిష్ణారెడ్డి, కోటిరెడ్డి, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, మాలకొండారెడ్డి, హరిబాబు, మాధవరావు, విజయసారథి, గోపాల్‌రెడ్డి, శివక్రిష్ణ, రమేష్, వెంకటేశ్వరరెడ్డి, శ్రీను, మాల్యాద్రి పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిలకు తమ ఓట్లు వేసి గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 10వ వార్డులో చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ దాసరి పద్మ, సచివాలయ కన్వీనర్లు దాసరిమురళి, సయ్యద్ నాయబ్ రసూల్, కె.పెద్దన్నలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో గృహ సారథులు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుడి స్థలంలో ఆక్రమణలు తొలగించాలి



విలేకరుల సమావేశంలో పాల్గొన్న బాలయోగినగర్ కాలనీవాసులు

సింగరాయకొండ: స్థానిక బాలయోగినగర్‌లోని బాలయోగి స్వామి గుడి స్థలంలో ఆదెయ్య అనే వ్యక్తి నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఆదివారం కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకుడు సంగోతు వసంతరావు మాట్లాడుతూ.. బాలయోగినగర్‌లోని సర్వే నంబర్ 668లోని 9వ నంబరు ప్లాటులో 3 సెంట్ల స్థలానికి 2008లో అప్పటి ప్రభుత్వం సుంకర వెంకటలక్ష్మమ్మ పేరు మీద పట్టా మంజూరు చేసిందని తెలిపారు. ఆ ప్లాటును ఆదెయ్య అనే వ్యక్తి ఆక్రమించి రెవిన్యూ అధికారులను ప్రలోభపెట్టి పంభారవిబాబు అనే పేరు మీద 5 సెంట్లకు స్వాధీన పత్రాన్ని సృష్టించాడని ఆరోపించారు. ఆ స్థలంలో ఇల్లు నిర్మించినట్లు, 2010-2011 నుంచి 2022-2023వ సంవత్సరం వరకు ఇంటి పన్ను, కుళాయి పన్ను చెల్లించినట్లు పంచాయతీ కార్యదర్శితో కుమ్మక్కై తప్పుడు పత్రాలు సృష్టించాడని చెప్పారు. వాస్తవానికి 2022 మే నెల వరకు ఆ స్థలంలో ఎటువంటి కట్టడాలు లేవని ఆ తర్వాతే ఇల్లు నిర్మించారన్నారు. లక్షలాది రూపాయల విలువైన స్థలం కాజేసిన వ్యక్తికి సహకరించిన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాలయోగిస్వామి దేవస్థానం స్థలంతోపాటు మంచినీటి బావి, పంచాయతీ రోడ్డు, ఆర్అండ్‌బీ స్థలాన్ని కూడా ఆదెయ్య ఆక్రమించి ఇల్లు నిర్మించాడని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అక్రమ కట్టడాలు తొలగించాలన్నారు. లేదంటే వాటిని తొలగించేవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాలనీవాసులు పాపిశెట్టి వెంకటేశ్వర్లు స్వామి, హనుమయ్య, అశోక్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాల్యాద్రిచౌదరి కుటుంబసభ్యులకు పరామర్శ



కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

పామూరు: పామూరుకు చెందిన సీనియర్ నాయకుడు బొల్లా మాల్యాద్రిచౌదరి (60) గత శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. ఈసందర్భంగా ఆదివారం రాష్ట్ర రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకుడు బొల్లా మాల్యాద్రిచౌదరి నివాసగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మృతుని భార్య జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు బొల్లా మహాలక్ష్మి, కుమారుడు ఎంపీటీసీ సభ్యుడైన బొల్లా నరసింహారావులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంబటి కొండారెడ్డి, సానా రమణారెడ్డి, అంచూరి సత్యంరెడ్డి, ఉడుముల రమేష్‌రెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, ఇర్రి కోటిరెడ్డి, కోటపాటి వెంకటేశ్వరరెడ్డి, కొలూరి ఖాజారంతుల్లా, శేషం మోసె, డోలా శేషాద్రి, జి.వెంకటరెడ్డి, తమ్మినేని ఫణీంద్ర పలువురు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గో పూజ



గోపూజ చేస్తున్న పూజారులు, పాల్గొన్న భక్తులు

సీఎస్‌పురం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం సందర్భంగా నారాయణస్వామి ఆలయంలో అభిషేకం, అర్చన, గో పూజ, మహా నివేదన, పల్లకీసేవ తదితర పూజలు చేశారు. మహా నివేదన పూజల్లో భాగంగా భక్తులు పొంగళ్లు చేతబూని స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామికి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. ఆలయ పూజారి సత్యనారాయణశర్మ ఆలయంలో పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి భక్తులకు వసతి సౌకర్యాలు సమకూర్చారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారామపురం మండలం, పబ్బిలేటిపల్లి గ్రామానికి చెందిన గొల్లం శ్రీనివాసులు సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు.

లక్ష్య సాధన దిశగా ముందడుగు వేయాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: విద్యార్థుల లక్ష్య సాధన దిశగా ముందడుగు వేసినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక పవిత్ర కల్యాణ మండపంలో విజేత (ఎం ఎస్ ఎం) జూనియర్ కళాశాల వార్షికోత్సవ సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పసుపులేటి అరుణోదర్ అధ్యక్షత జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ఉన్నత విద్యా ప్రమాణాలతో మేటి విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్న విజేత కళాశాల యాజమాన్యాన్ని కొనియాడారు. ప్రతి ఏడాది కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. కనిగిరిలో విద్యా వలసను అరికట్టడమే ధ్యేయంగా విజేత కళాశాల వారు ఐఐటీ, నీట్ అకాడమీని స్థాపించడాన్ని కొనియాడారు. ఎస్సై దాసరి ప్రసాద్ మాట్లాడుతూ శ్రమ శిక్షణతో చదివినప్పుడే మంచి ఫలితాలు సాధించగల్గుతామన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని విద్యాభ్యాసం చేయాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారెడ్డి, హెచ్ఎం విజయభాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మాంటిస్సోరి పిచ్చిరెడ్డి, మదర్ థెరిస్సా సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ నాయబ్ రసూల్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసుల నాయుడు, ఎల్ఐసీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

సన్నాహక సమావేశానికి హాజరుకండి

పామూరు: కనిగిరి తాళ్లూరి కల్యాణమండపంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిలు హాజరవుతారన్నారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత



ప్రవీణ్‌కు ట్రైసైకిల్ అందిస్తున్న వరికూటి

టంగుటూరు: జరుగుమల్లి మండలం దావగదూరు గ్రామానికి చెందిన దివ్య ప్రవీణ్‌కు ఆదివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు చేతుల మీదుగా ట్రై సైకిల్ అందజేశారు. ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రవీణ్ తన సమస్యను తెలియజేయగా ఉన్నతాధికారులతో మాట్లాడి ట్రై సైకిల్ మంజూరు చేయించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీనీడి ఉదయకుమార్, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంటీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, మన్నం వెంకయ్య, వాకా బాలకృష్ణారెడ్డి, పల్లి శేషిరెడ్డి, పిడుగురాళ్ల స్వామినాథ్, బొడ్డు రవీంద్ర, సర్పంచి చెన్నారెడ్డి, ముప్పా శ్రీను, సేతి రాజారావు, బొలినేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డిపోలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు



ఆర్టీసీ డిపోలో చలివేంద్రం ప్రారంభిస్తున్న, పూర్వ విద్యార్థులు

కందుకూరు అర్బన్: కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1973-74లో పదో తరగతి చదివిన విద్యార్థులు స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ సౌకర్యాన్ని డిపో మేనేజర్ పెద్దన్నశెట్టి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ రానున్న వేసవిని పురస్కరించుకుని ప్రయాణికులు తాగునీటికోసం ఇబ్బందులు పడకుండా చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్యాంప్రసాద్, పూర్వ విద్యార్థులు ఎస్‌కే సందానీబాషా, ఎం ఉమామహేశ్వరరావు, గోనుగుంట సుబ్రహ్మణ్యం, ఏ.ఉమామహేశ్వరరావు, బొమ్మిశెట్టి కోటేశ్వరరావు, ఏకాంబరం, సత్యనారాయణ, పులిమి వెంకటసుబ్బారావు, చలువాది సత్యం తదితరులు ఉన్నారు.